RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 243 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ ఆదివారం, ఆగష్టు 24, 2025 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 03 Issue :243 Rangareddy Editor: Ganji Venkatesh Sunday, August 24, 2025 Pages:8 Price: 3/-

## అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్23(పద్మక్రాంతి): సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాలను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు- చేయాలని సిఎస్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. నేడు మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికారం లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయయుడు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసింది.



## మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

- పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్
- ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు
- ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్

న్యూఢిల్లీ,ఆగస్ట్23(పద్మక్రాంతి): రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం మిగతా 3 లో



## సల్వాజుడుంపై అది సుప్రీం తీర్పు

- దానిని హోంమంత్రి చదివితే బాగుంటుంది
- ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్23(పద్మక్రాంతి): సల్వా జుడుం తీర్పుపై కేంద్రహోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ అది తాను ఇచ్చినది కాదని, సుప్రీం కోర్టు తీర్పు అని స్పష్టం చేశారు.కేంద్ర హోంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నా తీర్పు కాదు.. సుప్రీం కోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని మిగతా 3 లో

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

- అలా అయితే తెలంగాణలో ఎలా గెలిచారు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్23(పద్మక్రాంతి): బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీకి ఒక ఎజెండా అంటూ ఏమీ లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు ఆందోళన చేస్తున్నారో తెలియరకాంగ్రెస్ వారే గదరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఓట్ చోరీ అయితే తెలంగాణ, కర్నాటకల్లో ఎలా విజయం సాధించారని అన్నారు. బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు- ఎక్కువ ఉన్నాయి. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు ఉన్నాయి.. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. మిగతా 3 లో

# ఓట్ చోరీపై రాష్ట్రంలోనూ నిరసనలు




- లోగోను ఆవిష్కరించిన సిఎం రేవంత్
- పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు
- బిసి బిల్లుపై సుప్రీంలో సవాల్‌కు నిర్ణయం
- కెసిఆర్ సవరణతో బిసిలకు తీరని అన్యాయం
- గాంధీభవన్ సమావేశంలో సిఎం రేవంత్ వ్యాఖ్యలు

హైదరాబాద్,ఆగస్ట్23(పద్మక్రాంతి): ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల భాజపాపై విమర్శలు ఎక్కుపెట్టిన విషయం తెలిసిందే. ఓట్ల చోరీని అడ్డుకుందామని.. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతిద్దామని పిలుపునిచ్చారు. రాహులం చేస్తున్న ఆందోళనకు మద్దతుగా రాష్ట్రంలోనూ ఆందోళనలునిర్వహించాలని నిర్ణయించారు. ఇకపోతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నేతలు.. పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రస్థాయి-లో పెండింగ్‌లో ఉన్న కమిటీల నిర్మాణంపై చర్చించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. యూరియా కొరతపై భారత రాష్ట్ర సమితి, భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ 3 లో

## స్థానిక ఎన్నికలకు ముందే పదవులు పందేరం

- పిసిసి కోర్ కమిటీలో నేతల అభిప్రాయం
- స్థానిక ఎన్నికల వ్యూహంపై చర్చించిన భేటీ



హైదరాబాద్,ఆగస్ట్23(పద్మక్రాంతి): స్థానిక ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సిఎం రవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు సూచించారు. దీంతో కార్యకర్తల్లో భరోసా వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ- సభ్యుల సమావేశం జరిగింది. మిగతా 3 లో



## తక్షణం యూరియా సరఫరా చేయండి

- ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ తో తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్23(పద్మక్రాంతి): రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని 3 లో

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..

- అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు
- వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్,ఆగస్ట్23(పద్మక్రాంతి): 3 లో







## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

- దేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదు
- నాలాలను రక్షించంతో పాటు...ఆక్రమణలు తొలగిస్తున్నాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,ఆగస్ట్23(పద్మక్రాంతి): హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు- చేసింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్థ పనితీరు, భవిష్యత్ దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము బాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని సమీక్షించుకుంటాం అన్నారు. హైడ్రా ఏర్పాటు- తర్వాత ప్రభుత్వమే జిహెచ్‌ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమిషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరిస్తున్నారని చెప్పారు. వరదల్లో మురుగు నీరు సమస్యలను పరిష్కరించడం, అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, చెరువులు-నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశాం. సిబ్బంది చేతనే మ్యాన్‌హోల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, 3 లో

# 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

- కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి
- మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చ

హైదరాబాద్,ఆగస్ట్23(పద్మక్రాంతి): బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల



జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు మిగతా 3 లో

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

- రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ

హైదరాబాద్,ఆగస్ట్23(పద్మక్రాంతి): సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ 3 లో



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాల వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# నిస్వార్థ రాజకీయ నేత సురవరం !

రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృధ్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని ర-ుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పా-ఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన ఢిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

- అబద్దాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి
- తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా
- అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్



**బెంగళూరు,ఆగస్ట్23(పద్మక్రాంతి):**

ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా త-యరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వ-యంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయ-ుమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోపలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు-చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

# ప్రధాని మోడీపై తేజస్వీ అభ్యంతరకర పోస్ట్

- మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 23(పద్మక్రాంతి):**





బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు- సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు- తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు-బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.ప్రధాని మోడీపై తేజస్వీ అభ్యంతరకర పోస్ట్ మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు న్యూఢిల్లీ,ఆగస్ట్ 23(పద్మక్రాంతి):బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు- సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు- తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు-బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

- ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు



**ముంబై,ఆగస్ట్23(పద్మక్రాంతి):**

మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్‌ప్లాజాలలో టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల కొనగోలును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పెరుగుతన్న కాలుష్యం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం కాలుష్యం తగ్గించే దిశగా చర్యలు మొదలుపెట్టింది. ఈ మేరకు ఎలాక్ట్రిక్ వాహనాలకు టోల్ మినాహాయింపు ప్రకటించింది. ఎలాక్ట్రిక్ కార్లు, బైకులకు టోల్ ఫ్రీ చేస్తూ..నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రజలు ఎలాక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతారని ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. దీనితో పాటు- రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న ఎలాక్ట్రిక్ వాహనాల కంపెనీలు ఏర్పాడుతాయని భావిస్తుంది. గతంలో ఢిల్లీలో వాహన కాలుష్యంతో ఏర్పడిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోనూ వాహన కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం టోల్ ట్యాక్స్‌లను రద్దు చేస-్తున్నట్లు- ప్రకటించింది.

# అమెరికాలో ఘోరరోడ్డు ప్రమాదం

- ఐదుగురు యాత్రికుల దుర్మరణం



**న్యూయార్క్,ఆగస్ట్ 23(పద్మక్రాంతి):**

అమెరికాలోని న్యూయార్క్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెంబ్రోక్ శివారులో యాత్రికుల బస్సు బోల్తాపడడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. పలువురు గాయపడడంతో హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రికి తరలించారు. 50 మంది బస్సులో నయాగారా నుంచి న్యూయార్క్‌కు వెళ్తుండగా అదుపు తప్పి బోల్తాపడింది. ప్రయాణికులు సీటు- బెల్ట్ ధరించకపోవడంతో త్వరగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాద్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్, చైనా, ఫిలిఫ్పీన్స్‌కు చెందిన యాత్రికులు నయాగారా జలపాతం అందాలను వీక్షించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహా-యంతో వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈ ఘటన న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

### మీకు సమస్య ఉంటే
## మా ఉత్పత్తులు కొనకండి

మొదటి పేజీ తరువాయి

హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు– వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగి–స్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు– ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ –టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్–అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు– కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ– ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.

మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు– తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు– అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ–వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

మొదటి పేజీ తరువాయి

వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు– ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ–ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు–, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ–÷–ర3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు– బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో–ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ–జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీ–ఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమా–ర్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి...

మొదటి పేజీ తరువాయి

ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు– నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు– సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు– నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు– పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహస్ర హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు– అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30–8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ–టీ–లో –క్రై–మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు– చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్ప అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

## యూరియా సరఫరా పెంచేందుకు అన్ని చర్యలు
### ▪ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్23(పద్మక్రాంతి):



రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు మా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సి ఎల్) యాజమాన్యం, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎఫ్‌సిఎల్ లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సీజన్ లో 145 రోజుల్లో 40 రోజులు మా–త్రమే ప్లాంట్ పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్ఎఫ్సీఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ప్రశ్నించారు. మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదని, రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నామని స్పష్టం చేశారు. ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన యాక్షన్ ప్లాన్ ను సమీక్షించి మార్గనిర్దేశర చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడవద్దన్నారు. రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్ఎఫ్సీఎల్ మాతృ సంస్థ ఎన్ఎఫ్ఎల్ కు సంబంధించిన ఇతర ఎ÷–లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతి రోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసానిచ్చారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఆర్ఎఫ్సీఎల్ రామగుండం యూనిట్ హెడ్, జీఎం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీపై రాష్ట్రంలోనూ నిరసనలు

మొదటి పేజీ తరువాయి



స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామని పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చామని.. దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు మేలు జరగాల్సిందేనని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలన్న సీఎం రేవంత్.. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదన్నారు. 90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామాలు ఆడుతున్నాయని సీఎం విమర్శించారు. యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటిఆర్ అనడంలోనే వాళ్ల తీరు అర్థం అవుతుందని సీఎం ఎద్దేవా చేశారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని.. యూరియా పంపిణీ పైన క్షేత్రస్థాయి–ంలో మానిటరింగ్ ను పెంచాలని సీఎం అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీ–పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు



మొదటి పేజీ తరువాయి

## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

ఇప్పుడే చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 65 శాతం చెరువులు మాయం అయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి. వాటిని అడ్డుకోవాలి. ఈ÷ూ పేరుతో చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగా నాలాలను కూడా నోటిఫై చేసి కబ్జాలను నిరోధిస్తాం అని హెచ్చరించారు.

అలాగే, బతుకమ్మ కుంట, కూకట్పల్లి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాత స్థానికులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైడ్రా ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని కమిషనర్ తెలిపారు. తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్టివిటీ– సాధించాం. ఇప్పటి వరకు 500 ఎకరాలను కాపాడగలిగామని గర్వంగా చెప్పారు.

## తక్షణం యూరియా సరఫరా చేయండి

మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసం–మైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్ఎఫ్సిఎల్ తెలంగాణ సేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొతపై వారితో చర్చించారు.

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.. దొంగ ఓట్లతోనా? తీవ్రమైన నేరాల్లో ఉన్న సీఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాల్సిందే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగాల్సిందే. గతంలో దీనిపై కాంగ్రెస్ లేఖ రాసింది.. ఇప్పుడు మౌనంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడుతున్న భాష పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను సైంధవుడు అని అన్నారని ఆయన తెలిపారు. కళ్ళు పీకి గోలీలు ఆడుకుంటానని, తొండలు పెడతామని, పేగులు తీసి మెడలో వేసుకుంటానని, హవులగా.. ఇలా రకరకాలుగా పరస్పర విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. తాను ఆర్ఎస్ఎస్ స్క్రిప్ట్ చదువుతున్నానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఆయన ప్రస్తావిస్తూ తాను ఆర్ఎస్ఎస్ కాబట్టి చదువుతానని అన్నారు. ఇది తెలంగాణ భాష కాదన్నారు. రాజకీయాల్లో శత్రువులు ఉండరాదని, ప్రత్యర్థులు మాత్రమే ఉండాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## స్థానిక ఎన్నికలకు ముందే పదవులు పందేరం



జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించారు. కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు ఎలా అనే అంశంపై సమావేశంలో చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ముగ్గురు మంత్రులకు ఆ నియోజకవర్గ ఉప ఎన్నిక వ్యవహారాన్నీ అప్పగించినందున పార్టీ పరంగా బలోపేతమయ్యేందుకు ముమ్మరంగా కసరత్తు కొనసాగుతున్నట్లు– సభ్యుల దృష్టికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదులను స్పీకర్ పరిశీలించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ–సులు ఇచ్చిన స్పీకర్ మిగిలిన వాళ్లకు కూడా ఒకటి రెండు రోజులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్న అంశంపై చర్చించినట్లు– సమాచారం.

## సల్వాజూడుంపై అది సుప్రీం తీర్పు

ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి కులగణన అవసరమని ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో కులగణనకు సంబంధించి ఆయన చొరవ తీసుకున్నారు. కుల గణనపై మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పన కోసం దీనిని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఏకగ్రీవంగా ఎంపికచేయడం గౌరవంగా భావిస్తున్నా. ఇది 64శాతం ప్రజల ప్రాతినిధ్యాన్ని సూచిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక అనేది ఇద్దరి అభ్యర్థుల మధ్య పోటీ కాదు, రెండు భావజాలాల మధ్య పోటీ–. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చ మాత్రమే. వ్యక్తులు, వారి ఆలోచనల మధ్య సంఘర్షణ కాదు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు సమన్వయం చేసుకునేవి. దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదు. పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అప్పుడప్పుడు 'అంతరాయం' కలిగించడం కూడా ఒక విధమైన నిరసన మాత్రమే. అయితే, ప్రజాస్వామ్య ప్రక్రియలో అది అంతర్భాగంగా మారకూడదు. ఒకప్పుడు లోటు– ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ, ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యంలో లోటు–గురించి మాట్లాడుకుంటున్నాం. భారత్ ప్రజాస్వామ్య దేశం కాదని అనడం లేదు. ఇప్పటికీ మనది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే. అయితే, ప్రస్తుతం అది ఒత్తిడికి గురవుతోందని భావిస్తున్నా అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

# 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

మొదటి పేజీ తరువాయి



పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ–టె–ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ– అయ్యారు.

ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమెంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు.

అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు–ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిపెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60–80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు– చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశా–రు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ–, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

### ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి

## ఆర్థిక సహాయం అందజేత

- ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**పద్మక్రాంతి, ఆగస్టు 23, (కల్వకుర్తి ప్రతినిధి) :**

కల్వకుర్తి మండలంలోని ముకురాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంజమూరి ఈశ్వరయ్య హఠాత్తుగా మరణించారు. ఈవిషయాన్ని ముకురాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగడ సాన- ుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త నరేందర్ రెడ్డి. యాపర్ల నరేందర్ రెడ్డి. శ్రీనుగౌడ్. మల్లేష్. శరత్. రవి. వినోద్. జంగయ్య. చెక్కలమల్లేష్ తదితరులు ఉన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

- మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు



**పద్మక్రాంతి, ఆగస్టు 23, (కల్వకుర్తి ప్రతినిధి ) :**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ లో వినాయక చవితిని పుర- స్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ బావ%శీ%డ్ల మంజుల మధు శనివారం ఉచితంగా కాలనీ వాసులకు మట్టి గణపతి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు అందరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని వారు సూచించారు అందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో,కాలనీ ప్రజలు ఉన్నారు.

## నిరుపేద కుటుంబ ఆడబిడ్డ వివాహానికి చేయూత

- టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.



**పద్మక్రాంతి, ఆగస్టు 23, (కల్వకుర్తి ప్రతినిధి):**

కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీకి చెందిన తల్లితండ్రులు లేని నిరుపేద ఆడబిడ్డ మహేశ్వరి వివాహం సందర్భంగా కుటుంబ పరిస్థితిని స్థానికుల ద్వారా తెలుసుకున్న.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 10,000 పదివేలు ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఈసందర్భంగా అమ్మాయి కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గణేష్. శేఖర్. శ్రీను లతో పాటు ఝాన్సీ. గంగా తదితరులు ఉన్నారు.

## కుర్తివాడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి సన్నిధిలో ఘనంగా శ్రావణమాసం ఉత్సవాలు

**ముగిసిన అఖండ శివనామ సప్తహ కార్యక్రమం...**





**పాపన్నపేట,అగస్ట్. 23(పద్మక్రాంతి):**

మండలంలోని కుర్తివాడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి సన్నిధిలో శ్రావణమాస ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. మరియు ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ, సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ సన్నిధిలో నిర్వహించే అఖండ శివ నామ సప్త హం ముగింపు కార్యక్రమం ఏడు రోజులపాటు కొనసాగి శనివారం ఘనంగా ముగిసింది ఇట్టి కార్యక్రమానికి గ్రామానికి చెందిన మహిళలు జలకడవల తో ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి భక్తిశ్రద్ధలతో స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాదన్న కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్న ప్రసాదన్న కార్యక్రమానికి హైదరాబాద్ ఎల్బీనగర్ కు చెందిన మున్నూరు. వెంకటేశం, శివాని దంపతులు దతగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ,, శ్రావణమాసం అఖండ శివనామ సప్తహం కార్యక్రమంలో భక్తులు పాల్గొని దైవ నామస్మరణ చేయడం వలన వారిలో ఆధ్యాత్మిక చింతన తొలగిపోయి మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు.

### బోడుప్పల్ 15వ డివిజన్లో

# కొత్త కిషోర్ గౌడ్ పర్యటన

- ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్న కొత్త కిషోర్ గౌడ్
- ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు నిరంతరం కృషి





**మేడిపల్లి,ఆగస్టు 23,పద్మక్రాంతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్లో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ పర్యటించారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. మంచినీటి,విద్యుత్, డ్రైనేజీ సమస్యలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు కొత్త కిషోర్ గౌడ్ సూచించారు. సూరజ్ నగర్ కాలనీ చౌరస్తాలో త్వరలోనే ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేసా- మని,కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల అధ్యక్ష,కార్యదర్శులు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షాదీముబారక్ క్రింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు



**సనత్ నగర్ (పద్మక్రాంతి ప్రతినిధి నరేష్) ఆగస్టు 23:**

పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెండ్లి అంటే ఆర్థికంగా ఎంతో భారంతో కూడుకున్న విషయమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాలా నగర్ మండల పరిధిలోని 15 మంది లబ్ధిదారులకు షాదీముబారక్ క్రింద మంజూరైన ఆర్థిక సహా- ాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కొంత చేయూత అందించడం ద్వారా అండగా నిలవాలనే ఆలోచన తోనే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం ప్రారంభించినట్లు వివరించారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ క్రింద ఒక్కో లబ్ధిదారుకు ఒక లక్ష 116 రూపాయలు అందిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇదే కాకుండా శుభకార్యాల నిర్వహణకు ప్రయివేట్ ఫంక్షన్ హాల్స్ కు లక్షల రూపాయలు చెల్లించాల్సి వస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని నామమాత్రపు అద్దెతో మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్స్ ను అందుబాటులో కి తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు లబ్ది కలిగే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్, బేగంపేట కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి, టి. మహేశ్వరి, బాలానగర్ తహసీల్దార్ కార్యాలయ ఆర్ ఐ నాగమణి, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు శ్రీహరి, ఖలీల్, శేఖర్, నాగులు, ఆరీఫ్, నోమాన్, జమీర్ తదితరులు ఉన్నారు.

## సెయింట్ ఆండ్రూస్ స్కూల్‌లో సౌత్ యునైటెడ్ క్లబ్ ఫుట్‌బాల్ శిక్షణ తరగతులు ప్రారంభం



**పద్మక్రాంతి, ఆగస్ట్ 23, కూకట్ పల్లి, ప్రతినిధి.**

క్రీడలను కేవలం ఆటలుగానే కాకుండా ఒక మంచి కెరీర్‌గా కూడా ఎంచుకోవచ్చని అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం టెర్రీ పీలాన్ అన్నారు. నగరంలోని సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్‌లో సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ సంయుక్తంగా ప్రారంభించిన కొత్త ఫుట్‌బాల్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్‌లు, టీవీలకు అతుక్కుపోకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణతో పాటు భవిష్యత్తుకు మంచి అవకాశాలను అందిస్తాయని చెప్పారు. అలాగే, దేశవ్యాప్తంగా యువ ప్రతిభను ప్రోత్సహించడానికి సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ అనేక పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని తెలిపారు.

ఐర్లాండ్ దేశానికి చెందిన టెర్రీ పీలాన్ మాజీ లెఫ్ట్-బ్యాక్ ఆటగాడు. ఆయన మాంచెస్టర్ సిటీ, చెల్సియా, ఎవర్టన్ వంటి ప్రపంచ స్థాయి క్లబ్‌లకు ప్రాతినిధ్యం వహించారు. ఐర్లాండ్ తరపున 42 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి, 1994లో ఫిఫా ప్రపంచ కప్‌లో కూడా ఆడారు. ప్రస్తుతం ఇండియాలోని సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌కు టెక్నికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అంతకుముందు కేరళ బ్లాస్టర్స్‌కు



కూడా కోచ్‌గా పనిచేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సౌత్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధి స్టీవెన్, క్లబ్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం టెర్రీ పీలాన్ బెలూన్‌లను గాలిలోకి వదలి శిక్షణా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. చివరిగా, విద్యార్థులు పీలాన్‌తో కలిసి ప్రత్యేక శిక్షణా సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై తమ పిల్లలకు ప్రోత్సాహం అందించారు.

## ఘనంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సల్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన సుభాష్ నాయక్, బండారి రవీందర్



**మేడిపల్లి,ఆగస్టు 23,పద్మక్రాంతి:**

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సల్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పీర్జాదిగూడ 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్, మేడిపల్లి మాజీ ఉపసర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బండారి రవీందర్, ఏవి రమణారెడ్డి,విహారిక కాలనీ అధ్యక్షులు సంఘపాక సుధాకర్,మదన్ మోహన్ రెడ్డి,మనోహర్ రెడ్డి,దంతూరి వెంకటేష్ గౌడ్ తదితరులు సల్ల చంద్రారెడ్డిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## నియోజకవర్గంలో పర్యటించనున్న ఎమ్మెల్యే కసిరెడ్డి...

**పద్మక్రాంతి, ఆగస్టు 23, (కల్వకుర్తి ప్రతినిధి ):**



వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీలో 12 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్ వాడి భవనానికి శంకుస్థాపన. కంటోనిపల్లి గ్రామ పంచాయతీ నూతన భవనానికి ప్రారంభోత్సవం. కల్వకుర్తి మండలం యంగంపల్లి నుండి జిల్లెల్ల వరకు రెండు కోట్లతో బీటీ రోడ్లకు భూమిపూజ. జీడిపల్లి తాండలోనూతన అంగన్ వాడి భవనానికి శంకుస్థాపన. వెంకటాపూర్ తాండలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించనున్నారు.

## పద్మావతి కాలనీ శ్రీ పోచమ్మ ఆలయంలో ఘనంగా కుంకుమార్చన

- కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి గాజుల అలంకరణ





**ఉప్పల్,ఆగస్టు 23,పద్మక్రాంతి:**

ఉప్పల్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలోగల శ్రీ పోచమ్మ దేవాలయంలో పద్మావతి కాలనీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా గాజులతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే భక్తులచే సావ- ూహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జి భాస్కర్ రెడ్డి,కార్యదర్శి టి దేవేందర్ రెడ్డి,సలహాదారులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,జి నర్సింహ రెడ్డి,అసోసియేషన్ సభ్యులు అభిషేక్ రెడ్డి,అరవింద్ కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ పోచమోని జంగయ్య వర్ధంతి



**పద్మక్రాంతి, ఆగస్టు 23(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పోచమోని జంగయ్య 28వ వర్ధంతి సందర్భంగా శనివారం బండలేమూర్ గ్రామంలో సీపీఎం పార్టీ అధ్వర్యంలో జంగయ్య పోటోకు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ,సీపీఎం శాఖ కార్యదర్శులు పల్లె వీరయ్య, వట్టి వెంకటేష్, గడ్డం అంజయ్య, నాయకులు మోడీ వెంకటయ్య, వల్లపు రంగయ్య, జోగు దర్శన్, వట్టి పరమేష్, కొంకని నరసింహ,రాములు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం నిర్వహించిన ఆర్యవైశ్యులు.

**పద్మక్రాంతి, ఆగస్టు 23 (కల్వకుర్తి ప్రతినిధి):**



అమావాస్య పురస్కరించుకుని కల్వకుర్తి పట్టణంలోనీ బస్టాండు ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ.. బస్టాండ్ లోనీ ప్రజలకు ప్రతి అమావాస్యకు అన్నదాన నిర్వహిస్తామని చెప్పారు. అన్నదానంలో 400 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు మకాం శేఖర్, జూలూరి వీరేష్, సంబు రమణ, అప్పం శ్రీను, కిషోర్, ముత్యాలు,కల్వ రమేష్, రాఘవేందర్, కృష్ణయ్య, పాపిశెట్టి ప్రసాద్, సందీప్, గడ్డం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# మేడిపల్లి సర్వేనెంబర్ 103లో గల ప్రభుత్వ భూమిని కాపాడండి





- అధికారులు,రాజకీయ నేతల అండతోనే ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం
- ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన ప్రజా సంక్షేమ సంఘం సభ్యులు
- ప్రభుత్వ స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్

**మేడిపల్లి,ఆగస్టు 23,పద్మక్రాంతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి లోని సర్వే నంబర్ 103లో గల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని,తక్షణమే ప్రభుత్వం ఆ స్థలాన్ని పరిరక్షించి ప్రజా అవసరాలకు వినియోగించాలని బహుజన కులాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు బహుజన నాయకులు కలిసి 103 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సర్వే నెంబర్ 103 లో గతంలో 42 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండేదని, అందులో కొంత ప్రభుత్వ పాఠశాలకు, మున్సిపల్ ఆఫీస్ కు మరికొంత అర్హులైన నిరుపేదలకు వివేకానంద కాలనీ మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ హయాంలో సుమారు 170 మందికి ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన 5 ఎకరాల భూమిలో ప్రభుత్వ ఆసుపత్రి,జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ ఉన్నప్పుడే తీర్మానం చేశామని, ఆ తీర్మానాన్ని తుంగలో తొక్కి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత అనేకరకాలుగా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవుతుందని,తప్పుడు బై నెంబర్లతో, కొందరు రాజకీయ నేతల సహకారంతో అధికారుల అండదండలతో ప్రభుత్వ భూములు అక్రమంగా ఇండ్లు నిర్మించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే స్థానిక ఎంఆర్ఓ,కలెక్టర్ చొరవ తీసుకొని ప్రభుత్వ భూమికి హద్దులు వేసి కాపాడాలని,ఈ భూమిని ప్రజల అవసరాలకు ఒక జూనియర్ కళాశాల,హాస్పిటల్ కి కేటాయించాలని వారు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ సంఘం సభ్యులు తుల్క బిక్షపతి గౌడ్ మాజీ ఎంపీటీసీ,దొడ్ల భాస్కర్ రెడ్డి,ఉట్టి తల బాలకృష్ణ గౌడ్ ఎన్ జి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు,గంగుల దామోదర్ రెడ్డి,మేడ బోయిన బాల నరసింహ,పంగ నరసింహ,పల్లె శరత్ గౌడ్, బియ్య సోమలింగం గౌడ్, కాటపాక బాలయ్య, గ్యార చిన్న,ఇందిర మాదిరెడ్డి, సుదగోని ముత్యాలు,సుదగోని సంతోష్ గౌడ్, కాలం కాలై%శీ% అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు.

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.**

**వికారాబాద్, ఆగస్టు 23 (పద్మక్రాంతి):**



మీసేవ కేంద్రాల నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మీసేవ కేంద్రాల నిర్వహణ, వివిధ సేవలకు నిర్ధారించిన రుసుము తదితర అంశాలపై మీసేవ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీసేవ కేంద్రాల్లో రసీదుపై చూపబడిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. మీ సేవ నిర్వాహకులు ఇలాంటి వాటికి పాల్పడితే మీసేవ కేంద్రం గుర్తింపును రద్దు చేస్తామని అన్నారు. మీసేవ కేంద్రాలు వ్యాపార పరంగా కాకుండా సేవా దృక్పథంతో పనిచేయాలని ఆయన తెలిపారు. మీ సేవ కేంద్రాలను ప్రభుత్వ సెలవుల్లో కాకుండా పని దినాల్లో తప్పనిసరిగా సమయానుసారంగా ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలని మీసేవ నిర్వాహకులకు ఆయన సూచించారు. ప్రభుత్వం సూచించిన సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కులము,ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్, రేషన్ కార్డు,ఆన్లైన్ చెల్లింపులు తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం సూచించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలని ఆయన హెచ్చరించారు. నిర్ధారించిన రుసుము కంటే అధిక రుసుము చెల్లించకూడదు అనే బోర్డులు కూడా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజలతో తప్పుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా ఉంటూ వారికి సేవలు అందించాలన్నారు. మీసేవ కేంద్రాలు అనుమతి పొందిన ప్రాంతాల్లోనే నిర్వహించాలని, వేరే ప్రాంతానికి మార్చే క్రమంలో ముందుగానే జిల్లా యంత్రాంగం నుంచి అనుమతి పొందాలని ఆయన సూచించారు.



మీసేవ ఆపరేటర్ లాగిన్ ను అనుమతి పొందిన వ్యక్తికి మాత్రమే బాధ్యులని, ఇట్టి విషయంలో ఏదేని లోపం జరిగితే అపరాధ రుసుముతో పాటు మీసేవ కేంద్రాన్ని నిలిపివేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మీసేవ, ఆధార్ కేంద్రాల వద్ద ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా రుసుము పట్టికల ఫ్లెక్సీలను ప్రదర్శింపచేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశించారు. ఆధార్ కార్డులో ఏవైనా మార్పులు, చేర్పులు చేసుకోవాలంటే ప్రజలకు అర్థమయ్యే విధంగా మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అనే భరోసా కల్పించాలని ఆయన సూచించారు. క్రింది స్థాయిలో మార్పులు చేర్పులకు సాధ్యం కాకుంటే ప్రధాన కార్యాలయం చిరునామాను సూచించాలని ఆయన తెలిపారు. మీసేవ నిర్వాహకులు రసీదుపై చూపబడిన రుసుము కంటే అధికంగా రుసుము అడిగినట్లయితే ఏదేని పరిష్కారం కోసం 1100 కాల్ సెంటర్ ను సంప్రదించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ప్రజలకు సూచించారు. ఈసమీక్ష సమావేశంలో ఈ-జిల్లా మేనేజర్ మహమూద్ పాల్గొన్నారు.

# బీసీలు అందరు చైతన్యం కావాలి

- మాస్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు

**పద్మక్రాంతి, ఆగస్టు 23(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):**



ఇబ్రహీంపట్నం కేంద్రంలోని వైష్ణవి గార్డెన్లో మన ఆలోచన సమితి (మాస్) ఆధ్వర్యంలో బీసీల సమావేశం సభాధ్యక్షులు మారోజు రాజు చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాస్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లడుతూ.. మనకోసం,మన పిల్లల భవిష్యత్తు కోసం ,మన అందరి విముక్తి కోసం, బీసీల చైతన్యమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. 9 నెలల క్రితం మన ఆలోచన సమితిగా మన ముందుకు వచ్చిందని, అనేకమంది ఆలోచన పరులు మేధావులు ,కార్మిక సంఘాల నాయకులు, విద్యార్థి యువజన, ఉద్యోగ మహిళా సంఘాలు అనేకమంది జత కలిశారని గుర్తు చేశారు. నేడు వందలాది మంది క్రియాశీలక సభ్యులతో ఈ సంస్థ అనతి కాలంలోనే ఉండలాది మండలాలు కార్యక్రమాలు నిర్వహించే స్థాయికి ఎదిగిందని జనవరి లో యాదగిరిగుట్ట లో రెండు రోజుల శిక్షణ శిబిరాలు నిర్వహించుకున్న ఘనత ఈ సంస్థ దేనిని అన్నారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గడ్డం నర్సింహ్మా గౌడ్, దొంత ఆనందం,పూస నరసింహ బెస్త,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొంపోజు నరహరి చారి,బిసి నాయకులు అశ్వాల బాలరాజు, ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లె గోపాల్ గౌడ్, తాళ్ల మహేష్ గౌడ్,ఆడాల గణేష్,ఇందిరాల రమేష్, మాజీ ఎంపీపీ జయమ్మ పాల్గొన్నారు.

# సజావుగా గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలి.

- నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు.
- రాచకొండ సీపీ సుధీర్ బాబు. ఐపీఎస్.
- గణేష్ ఉత్సవాల బందోబస్తుపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్.

**రంగారెడ్డి జిల్లా క్రైం బ్యూరో, ఆగస్టు 23 (పద్మక్రాంతి):**



త్వరలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్. శనివారం అధికారులతో సిపి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారికి సూచనలు, దిశానిర్దేశం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన వినాయక చవితి వేడుకలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా అవాంఛిత సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతవరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, అధికారులు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వోద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రానున్న గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్యశాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు.
నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సీపీ గారు సూచించారు. ఇన్ స్పెక్టర్లు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలని, సీసీటీవీలను విస్తృతంగా వినియోగించాలని, విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.
మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా చోరవ తీసుకోవాలని, కరెంట్ షాక్ కొట్టకుండా మండపాల వద్ద ప్లాస్టిక్ పరదాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. రౌడీ షీటర్, సంఘ విద్రోహశక్తులమిద మీద నిఘా ఉంచాలని సూచించారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలందరూ గణేశ్ ఉత్సవాలను ఘనంగా, శాంతియుతంగా జరుపుకోవాలని, గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమ్మర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పరిస్థితిని పర్యవేక్షించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. నిమజ్జనం సందర్భంగా జిహెచ్ఎంసి అధికారుల సమన్వయంతో ముందుగానే చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను నిర్మించాలని, మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులు, శానిటైజేషన్ పనులను చేపట్టాలన్నారు. గణేష్ వేడుకలను నిర్విఘ్నంగా, ఘనంగా, గౌరవప్రదంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. భద్రతాపరంగా పోలీసులు పూర్తి సాయిలో సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఈసమావేశంలో డీసీపీ ఎస్బి జి నరసింహ రెడ్డి, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎస్బి, సీసీఆర్బి ఏసిపిలు పాల్గొన్నారు.

# శ్రీవిద్య పాఠశాల బెస్ట్ ప్రిన్సిపాల్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు...




**పాపన్నపేట.అగస్ట్. 23(పద్మక్రాంతి):**

శ్రీవిద్య పాఠశాలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు దక్కింది.. శనివారం నాడు హైదరాబాద్ లోని నియో కన్వెన్షన్ లో ఏడోటెక్ ఎక్స్పో ఆధ్వర్యంలో బెస్ట్ ప్రిన్సిపల్స్ అవార్డులు అందజేశారు.. మెదక్ జిల్లాలో 8 పాఠశాలలు ఎన్నికయ్యాయి. అందులో మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా. కరెస్పాండెంట్ నిట్టలాక్షప్ప .సువన్.లకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు దక్కింది.. గ్రామీణ ప్రాంతంలో అత్యుత్తమైన విద్యతోపాటు, వ్యక్తిత్వ వికాసం. సాంస్కృతిక. క్రీడా రంగంలో రాణిస్తున్నందుకు అవార్డుకు ఎన్నికయింది.. పాఠశాలకు జాతీయ అవార్డు రావడంతో శ్రీవిద్య పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

# యూకో బ్యాంక్ సేవలు వినియోగించుకోండి.

- బ్రాంచ్ మేనేజర్ వాసుదేవ్.




**ఊరుకొండ, ఆగస్టు 23 (పద్మక్రాంతి):**

మండల కేంద్రంలో శనివారం మాదారం యూకో బ్యాంక్ మేనేజర్ వాసుదేవ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాదారం యూకో బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ..యూకో బ్యాంకుకు సంబంధించిన లావాదేవీల కొరకు మండల ప్రజలు సహకారం అందించాలని ఆయన కోరారు. బ్యాంకులో కొత్త అకౌంట్ల కొరకు అవగాహన కార్యక్రమం ఉంటుందని, కార్యక్రమానికి మండల ప్రజల సహకరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఏపీవో మోతిలాల్, పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కెరమరి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 23,(పద్మక్రాంతి ప్రతినిధి):**




కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ కెరమెరి పోలీస్ స్టేషన్ను సందర్శించి,పలు విభాగాలను సమీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులు, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, జి.డి, చార్జ్ సీట్లు, కేసు డైరీలు మరియు ఇతర అధికార పత్రాలను పరిశీలించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత మరియు భద్రత పరంగా అవసరమైన సూచనలు అందించారు. పెండింగ్ లో ఉన్న కేసుల గురించి ఎస్ హెచ్ ఓ మధుకర్ నుంచి వివరాలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలు స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై,వారి విధి నిర్వహణ, ప్రజలపై దృష్టి, నైతిక బాధ్యతలపై మార్గనిర్దేశం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులు,సిబ్బంది కృషి చేయాలని ఎస్పీ తెలిపారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన వారు పథకాలు సాధించాలి.

- కొమరం భీమ్ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్.




**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 23, (పద్మక్రాంతి ప్రతినిధి):**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా యోగాసన పోటీలు ఆసిఫాబాద్ మోడల్ స్కూల్ లో జరిగాయి,ముఖ్య అతిథిగా కొమరం భీమ్ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్ పాల్గొని పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ క్రీడ ప్రాచీనమైనదని, యోగా వలన మానసికంగా, శారీరకంగా దృడంగ ఉంటారని, యోగ మనిషి శరీరం నుండి మెదడు వరకు అన్ని అవయవాలకు ఉపయోగపడుతుందని విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందుతున్నారని, రాష్ట్రస్థాయి పోటీలకు వివిధ కేటగిరిలో ఎంపికైన వారు నిర్మల్ లో వచ్చేనెల,సెప్టెంబర్ 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే పోటీలలో రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి యోగా పోటీలలో వివిధ కేటగిరి లలో ఎంపికైన విద్యార్థులకు బహుమతులు (మెడల్స్) పథకాలను, ప్రశంసా పత్రాలను అందజేసిన ప్రిన్సిపాల్ దుర్గం మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏడుకొండలు. పిఈటి తిరుపతి, కడ్తల రాకేష్, ఆఫీజ్ , ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# మేడిపల్లిలోని గౌడ సొసైటీ భూమిని కాపాడండి

- 1996 లో సర్వే నంబర్ 48లో 5 ఎకరాల భూమిని గౌడ సొసైటీకి ఇచ్చిన ప్రభుత్వం
- అక్రమ నిర్మాణాలను తొలగించి తమకు స్థలం అప్పగించాలని గౌడ సొసైటీ సభ్యుల నిరసన

**మేడిపల్లి,ఆగస్టు 23,పద్మక్రాంతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లిలోని సర్వే నంబర్ 48లోని 5 ఎకరాల గౌడ సంఘానికి కేటాయించిన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని, తక్షణమే ఆక్రమణలను తొలగించి గౌడ సంఘానికి స్థలాన్ని అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గౌడ సంఘం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నేతలు మాట్లాడుతూ 1996లో గౌడ సంఘానికి నాటి ప్రభుత్వం సర్వేనెంబర్ 48లో 5 ఎకరాల భూమిని కేటాయించిందని, కొన్ని సంవత్సరాలు గౌడ సొసైటీ సభ్యులు ఆ స్థలంలో పంటలు సైతం పండించారని, కానీ కొందరు అక్రమంగా ఆ స్థలంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, వారికి ఎలాంటి హక్కులు ఆ భూమిపై లేవని,న్యాయబద్ధంగా గౌడ సొసైటీ సభ్యులు పోరాటం చేసి తమ భూమిని తాము దక్కించుకుంటామని,కోర్టు పరిధిలో ఉన్న ఈ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు విద్యుత్ కలెక్షన్లు నల్ల కలెక్షన్లు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు.తమ గౌడ




సొసైటీలో సుమారు 350 కుటుంబాలు ఉన్నాయని,తమకు ప్రభుత్వం కేటాయించినట్లు అన్ని ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని భూమి న్యాయపోరాటం చేసి తమ భూమిని రక్షించుకుంటామని,ప్రభుత్వ అధికారులు గౌడ సంఘానికి ఆ భూమిని అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు తుల్క బిక్షపతి గౌడ్ మాజీ ఎంపీటీసీ, తల బాలకృష్ణ గౌడ్ ఎన్ జి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, పల్లె శరత్ గౌడ్,బియ్య సోమలింగం గౌడ్,సుదగోని ముత్యాలు,సుదగోని సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం కాళీ మందిర్ అడ్డ నూతన కమిటీ ఎన్నిక



**పద్మక్రాంతి ఆగస్టు 23 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

గండిపేట్ మండల పరిధిలో భవన నిర్మాణ కార్మిక సంఘాల మహాసభ ఖాళీ మందిర్ అడ్డా నూతన కమిటీ బీసీడబ్ల్యూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ హాజరయ్యి మాట్లాడుతూ.... ప్రతి కార్మికుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. కార్మికులందరూ కూడా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలి, కార్మిక హక్కులను కలిసికట్టుగా సాధించుకోవాలని,అలాగే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఎత్తివేయాలని మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎల్ఐసికి అప్పచెప్పకూడదు అని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా బాకీ అశోక్, కార్యదర్శి నడిమిగిరి ఇంద్రప్ప,కోశాధికారి ఇంటి వెనక మధు, ఉపాధ్యక్షులు కురువ ఉసేనప్ప, సహాయ కార్యదర్శి గుండ్లపల్లి వెంకటప్ప, ఉపాధ్యక్షులు ఊరి ముందరి హుస్సేన్ అప్ప, కమిటీ సభ్యులుగా జి శేఖర్ జిట్టపు సాయప్ప నరేష్ మణికప్ప లాలు భగవంతు నాగప్ప భీమ్నా నరేష్ లను ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా నాయకులు సుభాష్, జగన్, సురేష్ నరేందర్ పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి.

### కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 23,(పద్మక్రాంతి ప్రతినిధి):**

రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దం కలిగించే లౌడ్ స్పీకర్లు, డీజే లకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. డీజే నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినేక మండప ల వద్ద గాని ఊరేగింపులకు గాని డీజే లు ఏర్పాటు చేయకూడదని అన్నారు. గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్ తో రాత్రి పది గంటల వరకు మాత్రమే వినియోగించాలని,ఎవరైనా నిర్వహకులు లౌడ్ స్పీకర్లు,డీజే సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మండప నిర్వాహకులు ప్రజలకు వాహనదారులకు



ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డుకు ఇరుపక్కల ప్రతిష్ఠించుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో ఇతర మతాల వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండపనిర్వహకులు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు పోలీస్ వారి వెబ్సైట్ నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్ను సంబంధిత పోలీస్ స్టేషన్ లో అందజేయాలని సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసువారి సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. గణేష్ మండప నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు, మండపం ఏర్పాటు చేయు స్థలం,వారి యజమానుల అనుమతులు తీసుకోవాలి, గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి, షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యత గల వైరు ఉపయోగించాలి, గణేష్ మండపాల నిర్వాహకులు,వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి, గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి, గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో మంచి నాణ్యత గల స్టేజ్ మరియు షెడ్ ఏర్పాటు చేయాలి, గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి, గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి, గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాల పై పూర్తి నిషేధం ఉంటుందని తెలిపారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీస్ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వారి సంతకం తీసుకోవాలి, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం .

**గుర్రంపోడు:ఆగస్టు 23(పద్మక్రాంతి ప్రతినిధి)**




ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మాణం చేపట్టాలని లేనియెడల మంజూరైన ఇండ్లు ఆన్లైన్లో ఎవరి ప్రమేయం లేకుండా తొలగిపోతాయని ఎంపీడీవో మేకల విజయభాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన గ్రామాలలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో గుర్రంపోడు మండలము ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చాలా వెనుకబడి ఉందని మంజూరైనటువంటి లబ్ధిదారులు అందరు కూడా త్వరగా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టకపోతే ఆన్లైన్లో ఇండ్లు రద్దు అవడమే కాకుండా లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మళ్లీ ఇల్లు మంజూరు కావడం చాలా ఇబ్బందిగా ఉంటుంది కావున లబ్ధిదారులు అందరూ తమకు మంజూరు చేసిన ఇండ్లను ప్రారంభించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై యువకుడి ఆత్మహత్య.

**గుర్రంపోడు:ఆగస్టు 23(పద్మక్రాంతి ప్రతినిధి)**

మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గుర్రంపోడు మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం గుర్రంపోడు మండలం మొసంగి గ్రామానికి చెందిన బొంగరాల లింగయ్య కుమారుడు బొంగరాల శ్రీధర్ (21) ను అతని తల్లి వెంకటమ్మ నీవు ఏ పని చేయకుండా తిరుగుతున్నావని మందలించడంతో మనస్తాపం చెంది శనివారం సాయంత్రం శ్రీధర్ వారి ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు లుంగీతో ఉరివేసుకొని మృతి చెందాడు. శ్రీధర్ మృతి పై వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పసుపులేటి మధు తెలిపారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మండపాల అనుమతి తప్పనిసరి, నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్




**నందిగామ, 23 ఆగస్టు (పద్మక్రాంతి ప్రతినిధి ):**

నందిగామ మండలంలోని వినాయక చవితి ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. భక్తి శ్రద్ధలతో పండగకి జరుపుకోవాలన్నారు, ఇతరులు ఎవ్వరు ఇబ్బంది పడకుండా ముందుగా జగ్రత్త పడాలని అందుకు పోలీసులకు ప్రజకు మండపం నిర్వాహక సహకరించాలన్నారు, పోలీస్ సూచనలు ప్రతి ఒక్కరు ముఖ్యంగా మండపాల నిర్వాహకులు పాటిస్తూ శాంతి భద్రతలను కాపాడే విషయంలో సహకరించాలన్నారు. మండపాల నిర్వాహకులు మండపాలను వేసే ముందు దాని ఎత్తు పొడవు వెడల్పు మరియు విగ్రహాల పూర్తి సైజ్ ముందుగానే పోలీస్ వారికి తప్పకుండా తెలియజేయాలి. మండపాల ఏర్పాటు గురించి ఏ రోజు ఎక్కడ నిమజ్జనం నిర్వహించుచున్నారు ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాల్లో మండపాలు వేయకూడదు. హారతి, లైటింగ్ లాంప్స్,విద్యుత్ ఉపకరణాలు కారణంగా అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్తపడాలి. విద్యుత్ ట్రాంఫార్మర్ల వద్ద మండపాలు ఏర్పాటు శ్రే-యస్కరం కాదు. మండపాల వద్ద డీజెలకు అనుమతి లేదు. మైకులు స్పీకర్లు మాత్రమే పెట్టుకోవాలి,రాత్రివేళ 10 గంటలు దాటాక సౌండ్ పెట్టకూడదు,స్కూల్, కాలేజీ వద్ద అవి పని చేసే సమయంలో సౌండ్ బాక్స్ పెట్టకూడదు. మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చెలసుకోవాలి. డిజె లకు అనుమతి లేదు. కమిటీ సభ్యులు మండపాల వద్ద ప్రతిరోజు ఇద్దరైన అందుబాటులో ఉండాలి. అసాంగిక కార్యక్రమలు చేయకూడదు, ఉదయం సాయంత్రం పోలీస్ సిబ్బంది వస్తు పర్యవేక్షణ చేస్తారు,వారికి సహకరించాలి. నిమజ్జనంతో మద్యం సెవిందచకూడదు. డిజెలు పెట్టకూడదు. మండపాల వద్ద అగ్నిప్రమాదల నివారణ కోసం ఫైర్ సేఫ్టీలో భాగంగా ఇసుక బాకీట్లు, డ్రమ్ముల్లో నీళ్లు అందుబాటులో ఉంచుకోవాలి. నిమార్జనం చేసేందుకు ఉపయోగించే వాహనాల పత్రాలు అన్ని సరిగ్గా ఉండాలి. డ్రైవర్ మద్యం సేవించి ఉండకూడదు. శోభాయాత్ర మద్యలో బ్రీత్ ఎన్లైజర్ తో పోలీసులు చెక్ చేయడం జరుగుతుంది. నిమార్జనం చేసే వాహనాన్ని మాత్రమే గోదావరి,చెరువుల వద్దకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది. వేరే వాహనాలు దూరంగా పార్కింగ్ చేసుకోవాలి. మండపాల వద్ద పూజ జరిగే సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు,కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలి అని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, మరియు పోలీసు శాఖ తెలిపారు.

## నేటి విద్యార్థుల ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ అవసరం

- గట్స్ తైక్వాండో ఇన్స్టిట్యూట్ విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంగతుర్తి రవి





**మేడిపల్లి,ఆగస్టు 23,పద్మక్రాంతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయిప్రియ నగర్‌లో గట్స్ తైక్వాండో ఇన్స్టిట్యూట్‌లో విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్య అతిధులుగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ నేడు పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడిని,ఏకాగ్రతను పొందడానికి మార్షల్ ఆర్ట్స్ చాలా ఉపయోగపడుతుందని,విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,శారీరకదారుఢ్యం తోపాటు ఆత్మరక్షణ కోసం ఉపయోగపడుతుందని తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్,రాజ్ కుమార్,కోచ్ అనిల్,ఆర్గనైజర్ చరణ్,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం,

- తాజా మాజీ సర్పంచ్ చంద్రయ్య ముదిరాజ్,
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, భగవాన్ రెడ్డి.



**తలకొండపల్లి, ఆగస్టు 23, (పద్మక్రాంతి):**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని చౌదర్ పల్లి గ్రామ మాజీ తాజా ఎంపిటిసి మాడ్గుల పెంటమ్మ మృతి చెందడంతో కుటుంబంలోని తీరని లోటు చెందిందని మాజీ సర్పంచ్, చంద్రయ్య మాజీ ఎంపిటిసి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమీరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన తాజా, మాజీ ఎంపిటిసి మాడ్గుల పెంటమ్మ (75) వృద్ధాప్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ సర్పంచ్, చంద్రయ్య ముదిరాజ్ మాజీ ఎంపిటిసి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమీరెడ్డి భగవాన్ రెడ్డి నేరుగా ఇంటికి చేరుకొని మాజీ ఎంపిటిసి మాడ్గుల పెంటమ్మ కు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం గత వారం రోజుల క్రితం వేపూరి లక్ష్మమ్మ వృద్ధాప్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. పలువురు నాయకులు మాజీ ఎంపిటిసి మాడ్గుల పెంటమ్మ లేని చోటు తీరని లోటు అని మీ కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు తెలిపారు. స్థానిక నాయకులు దహన సంస్కారాల కోసం మాజీ సర్పంచ్,చంద్రయ్య ముదిరాజ్, మాజీ ఎంపిటిసి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమీరెడ్డి భగవాన్ రెడ్డి మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ,2500వేల రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులు, మాడ్గుల రామస్వామి, వేపూరి నరేష్ కి ఆర్థిక సాహయం స్థానిక నాయకుల అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య, ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, జంగయ్య , శ్రీశైలం యాదయ్య, మల్లేష్, రామ్ చంద్రయ్య, మల్లయ్య, బాల మైసయ్య, యువకులు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలి.

- రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుబ్బాక రామచందర్.



**మహేశ్వరం, ఆగస్టు 23 (పద్మక్రాంతి ప్రతినిధి):**

రంగారెడ్డి జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుబ్బాక రామచందర్ తెలిపారు. సీపీఎం మహేశ్వరం మండల కమిటీ సమావేశం ఏర్పుల శేఖర్ అధ్యక్షతన శనివారం మహేశ్వరం మండలం కేంద్రంలోని బీసీ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజన్ ప్రారంభాని కంటే ముందే జిల్లాలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణంపై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయయ్యాని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు అట్లాగే బిజెపికి చెందిన భారతీయ కిసాన్ సంగ్ నాయకత్వం రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. బిహార్ రాష్ట్రంలో జరుగబోతున్న ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా వున్న ఓట్లను తొలగించి, అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి రావాలని బిజెపి కుట్ర పన్నుతున్నది. దాదాపు 65 లక్షల ఓట్లను ఎన్నికల కమిషన్ తొలగించింది. ఇందులో అత్యధికంగా మైనారిటీలు, ప్రతిపక్షాలకు సంబంధించిన ఓట్లే వున్నాయి. బిజెపికి వ్యతిరేకంగా ఓట్లేస్తారని భావించి తొలగించిందని ఆరోపించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు రవికుమార్, జంగయ్య, ప్రకాష్, జగన్ లు పాల్గొన్నారు.

# రేకుల షెడ్ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 23,(పద్మక్రాంతి ప్రతినిధి):**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి రేకుల షెడ్డు నిర్మాణ పనులను మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు, బడుగు, బలహీనుల ఆశాజ్యోతి గా నిలిచిందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అభివృద్ధికి ప్రత్యేక స్థానాన్ని కల్పించిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాపన్న జయంతి సందర్భంగా హైదరాబాద్ లో పాపన్న విగ్రహా ఏర్పాటు కోసం భూమి పూజ నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. గుడి అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందించినందుకు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్ ను శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మగాని శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారిసాగర్, మండల మోకు దెబ్బ అధ్యక్షులు జూంగోని అశోక్ గౌడ్, మోకు దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి నాగపురి మహేందర్ గౌడ్, పెరుమాళ్ళ వెంకటేశం గౌడ్, అన్నం వెంకటేష్,ఆత్రం వినోద్, బొల్లం శంకర్, కానుగంటి రాయాలింగు, కరిగంటి బాపు, గౌడ సంఘ సభ్యులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి ఘన నివాళులు.

- సిపిఐ పార్టీ నాయకులు.



**పద్మక్రాంతి, ఆగస్టు 23, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

మాజీ పార్లమెంట్ సభ్యులు సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం రోజు అనారోగ్యంతో మృతి చెందడం సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు భాగి కృష్ణయ్య అన్నారు.

జడ్చర్ల పట్టణంలోని నేతాజీ చౌరస్తాలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక,కర్షకుల కోసమై జీవితాంతం పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. తెలంగాణ సాధించే వరకు సుధాకర్ రెడ్డి నిరంతరం కృషి చేశారని జడ్చర్ల సిపిఐ పార్టీ నాయకులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మండల నాయకులు ఖలీమ్, మన్సూర్ రేమతుల్లా, అబ్దుల్, మజీద్, భైరంపల్లి వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీపీస్ ను వెంటనే రద్దు చేయాలి.



**పద్మక్రాంతి, ఆగస్టు 23 మిడ్జిల్:**

ఆగస్ట్ 23వ తేదీన అమలులోకి తెచ్చిన జీవో నెంబర్ 28కి వ్యతిరేకంగా పెన్షన్ విద్రోహ దినం పాటిస్తూ సీపీస్ రద్దు చేసి ఒపీస్ అమలు చేయాలని మిడ్జిల్ మండల తాసిల్దార్ తరపున రెవిన్యూ అధికారులకు టిపియూఎస్ వినతి పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, కరుణాకర్, శివ ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లోని సంక్షేమ హాస్టల్లో లో పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**పద్మక్రాంతి ఆగస్టు 23 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**



రాజేంద్రనగర్ లోని ఎస్సీ బాలురు, బాలికలు, బీసీ బాలికల సంక్షేమ హాస్టల్లల్లో శనివారం పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొన్ని హాస్టల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేకపోవడంతో పాటు నిర్వాణ అస్తవ్యస్తంగా ఉండటంపై అధికారులు అసహనం వ్యక్తం చేశారు. వసతి గృహాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, పరిశుభ్రత పాటిస-స్తున్నారా, విద్యార్థులకు పెట్టే ఆహారం నాణ్యతగా ఉందా అనే వివరాలను ఆయా హాస్టల్లోని వార్డలను అడగడంతో పాటు స్వ-యంగా వారు పరిశీలించారు. సివిల్ సప్లై విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ సూర్యనారాయణ, డీఎస్పీ ఎ రమేశ్, డిప్యూటీ తహసీల్దార్ రామక్రిష్ణ, రమణ, క్రిష్ణ, మోహినుద్దీన్ లు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. వసతి గృహాలలో మరుగుదొడ్లు శుభ్రంగా లేవని వారి పరిశీలనలో తేలింది. బాత్రూమ్ డోర్లు సరిగ్గా లేవని గుర్తించారు. ఎస్సీ బాలుర వసతి గృహంలో 430 కిలోల బియ్యం తక్కువగా ఉన్నట్లు విజిలెన్స్ అధికారుల విచారణలో తేలింది. ఈ సందర్భంగా ఆడిషనల్ ఎసీపీ సూర్యనారాయణ మాట్లాడుతూ.... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటి వరకు రంగారెడ్డి జిల్లా పరిధిలోని 10 సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసి నట్లు తెలిపారు. త్వరలో జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు సరిగ్గా అందుతున్నాయా లేదా అనేది పరిశీలించడానికి ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

## సేవే పరమధర్మం - శని అమావాస్యనాడు

# అన్నదాన మహోత్సవం

- శనేశ్వర ఆలయంలో సేవాస్ఫూర్తి
- మార్వాడి సంఘం చేసిన అన్నదానం ప్రత్యేకత

**కొత్తూరు, 23 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి ):**



శని అమావాస్య సందర్భంగా మార్వాడి సంఘం సేవా స-ప్తాహం భక్తులకు అన్నదాన మహోత్సవం శని అమావాస్య పర్వదినం సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన మార్వాడి సంఘం సభ్యులు భక్తులకు సేవా భావంతో గొప్ప ఉదాహరణ చూపించారు. శనివారం మదనపల్లిలోని శనీశ-్వర ఆలయంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం భక్తులకు సమర్పిస్తూ ఘనంగా అన్నదాన మహోత్సవం నిర్వహించారు. అన్నదానం స్వయంగా వడ్డిస్తూ పాల్గొన్న సభ్యులు సేవా భావానికి నిదర్శనంగా నిలిచారు. అన్నదానం అనేది లోకంలోనే అత్యున్నత దానం. ఆకలితో ఉన్నవారికి భోజనం అందించడం అనేది పుణ్యకార్యం.ఇది మానవత్వానికి ప్రతీక అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అరవింద్ మీర్జా కుటుంబ సభ్యులు మరియు మార్వాడి సంఘ సభ్యులు మాట్లాడుతూ, శనీశ్వరుని ఆలయంలో ప్రతి శని అమావాస్య, శని త్రయోదశి రోజున అన్నదానాన్ని కొనసాగించడం మా సంప్రదాయం.భగవంతుని కృపతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్వింద్ మీర్జా, నిర్మల్, సజ-న్‌లాల్, భన్వర్ లల్, భవాని, పవన్, మనోజ్, దినేష్, మూలరామ్, పుఖ్‌రాజ్, ప్రకాశ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.



**మిడ్జిల్, ఆగస్టు 23 (పద్మక్రాంతి):**

కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో మోసపోయిన రాష్ట్ర ప్రజలకు, రైతులకు అండగా బీజేపీ పోరాటం చేస్తోందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి తెలిపారు. బిజెపి మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ 420 గ్యారంటీల పేరుతో ఎన్నో మోసపూరితమైన హామీలు ఇచ్చి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనీ ఆరోపించారు. కాంగ్రెస్ గద్దె నెక్కి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవ-రకు ఒక్కటంటే ఒక్క పథకాన్ని అమలు చేయలేదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వెంకటరెడ్డి, బిజెపి నాయకులు నరేందర్, వాసుదేవ్, శేఖర్,నరేష్, మావిళ్ళ వెంకటయ్య, చిత్ర వెంకటరెడ్డి, అంజి, శేఖర్, ఎల్లయ్య, దామోదర్ రెడ్డి, భీమ-య్య, జే.విష్ణు నాయక్, బుచ్చయ్య, వట్టెం భీమయ్య, హుస్సేన్, వస్పుల్ ఆంజనేయులు, బిర్లా శేఖర్, విష్ణు, నరేష్, రిషి కుమార్, లింగం, సతీష్, ఆంజనేయులు, చంద్రశేఖర్,జంగయ్య,గణేష్, అంజయ్య,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు క్రీడల్లో భాగస్వామ్యం కావాలి.

- అదనపు ఎస్పీ మహేందర్.
- మెదక్ లో అట్టహాసంగా ఈశా గ్రామోత్సవం వేడుకలు,

**పద్మక్రాంతి, ఆగస్టు 23 (మెదక్ జిల్లా ప్రతినిధి):**




మెదక్ లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 17వ ఈశా గ్రామోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈకార్యక్రమానికి అదనపు ఎస్పీ మహేందర్, ఎస్జిఎఫ్ కార్యదర్శి ఆర్. నాగరాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెదక్, ప్రధానోపాధ్యాయులు, ఎస్. మల్లేశం సంబంధిత క్రీడాకారులతో కలిసి ఆటగాళ్ళను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాల యువత కు, మహిళ లకు క్రీడలో ఆసక్తిని పెంచే లక్ష్యంగా ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవ వేడుకలని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈశా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వాలీబాల్, త్రో బాల్ క్రీడా పోటీలలో గ్రామీణ ప్రాంతాలోని మహిళలు, యువత ఈ పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో గెలిచి.ఆ తర్వాత జాతీయ స్థాయిలో కూడా గెలిచి మన జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. ఈశా ఫౌండేషన్ ఈరోజు నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో పురుషుల వాలీబాల్లో 27 జట్లు,మహిళల త్రోబాల్లో 7 జట్లు పాల్గొన్నాయని తెలిపారు.

2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం, గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడానికి ఉద్దేశించబడినది అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆటగాళ్ళు, ఇంకా పోటీలను చూడడానికి వచ్చిన గ్రామస్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు.



# బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ..

- బీసీ సేన షాద్నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా ఆవుల ఆంజనేయులు నియామకం

**కొత్తూరు, 23 ఆగస్టు( పద్మక్రాంతి ప్రతినిధి ):**



రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. షాద్నగర్ కేంద్రంలో శనివారం బీసీ సేన ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పాల్గొన్నారు. బీసీ సేన షాద్నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా ఆవుల ఆంజనేయులు ను నియమించారు..ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ మాట్లాడుతూ..జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని తెలిపారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా మండల, జిల్లా, రాష్ట్రస్థాయి నుంచి బీసీ సేన కమిటీలు ఏర్పాటు చేసి, బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించాలని, అందుకే మహిళా కమిటీలను సైతం ప్రోత్సహిస్తూ మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పార్టీలకతీతంగా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి, ఉపాధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు, అధ్యక్షురాలు, టౌన్ అధ్యక్షులు, అధ్యక్షురాలు, 5 మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, యువజన అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

- ఆన్లైన్ గేమ్స్ లో డబ్బులు పోగొట్టుకున్న వేముల నరేష్
- భార్యతో గొడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయిన నరేష్

**మేడిపల్లి,ఆగస్టు 23,పద్మక్రాంతి:**



మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గణేష్ నగర్ లో వేముల రూప తన భర్త తో వేముల నరేష్ తో కలిసి గత 4 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు.గత కొన్ని నెలలుగా వేముల నరేష్ (30) ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ డబ్బులు పోగొట్టుకున్నాడు,ఇదే విషయం పై వేముల రూప తన భర్తను నిలదీయగా అతను ఆమెతో వాదించి ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదు.ఇట్టి విషయంపై వేముల రూప మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.కేసు నమోదు చేసిన పోలీసులు అతని ఆచూకీ కోసం వెతుకుతున్నారు కావున ఇట్టి వ్యక్తి ఎవరికైనా కనబడినచో మేడిపల్లి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సీఐ గోవిందరెడ్డి తెలిపారు.

# సైబర్ ఇంటెలిజెన్స్ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలి.

- జిల్లా ఎస్పీ డి. జానకి. ఐపీఎస్



**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, ఆగస్టు 23, పద్మక్రాంతి:**

సైబర్ ఇంటెలిజెన్స్ సేకరణ వంటి బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ. డి. జానకి ఐపీఎస్ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఆమె సైబర్ వారియర్స్, డి 4సి సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, అందువల్ల ప్రజలకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. సైబర్ వారియర్స్ రెగ్యులర్గా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా సైబర్ వారియర్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఆమె నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో డీసీర్బ్ డీస్పీ రమణా రెడ్డి, సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎండి. రియాజ్ అహ్మద్, సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# గూగుల్ పే లో ఆన్లైన్ పేమెంట్ మోసం.

- తలకొండపల్లి, ఎస్సై ఏ. శ్రీకాంత్,




**తలకొండపల్లి, ఆగస్టు 23 (పద్మక్రాంతి):**

గూగుల్ పే లో ఆన్లైన్ పేమెంట్ మోసాలు జరుగుతున్నాయని తలకొండపల్లి, ఎస్సై ఏ. శ్రీకాంత్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని ఎస్సై ఏ. శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఓం శ్రీ సాయికిరణ్ షాపు వద్దకు గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి గూగుల్ పే ద్వారా 2000 రూపాయలు అమౌంటు పంపిస్తాం మాకు నగదు రూపంలో ఇవ్వండని చెప్పి తన ఫోన్ ట్రాన్స్ జక్షన్ చూపించడంతో అది నిజమని నమ్మి వాళ్లకు రూ. 2000 నగదు ఇచ్చాడు. దాంతో వాళ్లు అక్కడ నుంచి వెళ్ళిపోయారు. తర్వాత నగదు జమ కాలేదని చూసి కటికల రవీందర్ మోసపోయాడని నిర్ణయించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు అందజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఎస్ఐ ఆదేశాల మేరకు వెంటనే క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువా దగ్గరలో ఉన్న సిసి కెమెరాలు తనిఖీ చేయగా నిందితులు చుక్కాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. ముగ్గురు కలిసి కిరాణా షాపులు టార్గెట్ చేసుకొని గత కొన్ని రోజుల నుంచి గూగుల్ పే లో రిక్వెస్ట్ అమౌంట్ పంపి ఫేక్ ట్రాన్సాక్షన్ చూపించి చాలామందిని మోసం చేశారని విచారణలో తేలింది. దాంతో చుక్కాపూర్ గ్రామానికి చెందిన దాసరి మహేష్, బేగరి నాని అమంగల్ కు చెందిన వ్యక్తులుగా గుర్తించారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.

- మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం.




**పద్మక్రాంతి ఆగస్టు 23, (మెదక్ జిల్లా ప్రతినిధి):**

కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కార్యాలయం వారు రూపొందించిన గోడ పత్రికలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ,వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల సహజ రంగులు ఉపయోగించి తయారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలన్నారు. మట్టి గణపతే మహాగణపతి అని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు.

ఈకార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ఆర్ సి పురం పర్యావరణ ఇంజనీర్ కుమార్ పాఠక, టి. రవీందర్, పర్యావరణ శాస్త్రవేత్త, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య భారతి హై స్కూల్ పాఠశాల బెస్ట్ కరస్పాండెంట్ అవార్డు.

- జుబేర్ అహ్మద్ కు సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు.



**పద్మక్రాంతి ఆగస్టు 23 (మెదక్ జిల్లా ప్రతినిధి):**

మెదక్ పట్టణంలోని చైతన్య భారతి పాఠశాలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు దక్కింది. శనివారం హైదరాబాద్ లోనీ నియో కన్వెన్షన్ లో ఏడ్ టెక్ ఎక్స్పో ఆధ్వర్యంలో బెస్ట్ కరస్పాండెంట్ అవార్డులు అందజేశారు. మెదక్ జిల్లాలో 8 పాఠశాలలు ఎన్నికయ్యాయి అందులో మెదక్ పట్టణానికి చెందిన చైతన్య భారతి హై స్కూల్ కరస్పాండెంట్ జుబేర్ అహ్మద్ కు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు దక్కింది. మెదక్ పట్టణంలో అత్యుత్తమైన విద్య తోపాటు, వ్యక్తిత్వ వికాసం. సాంస్కృతిక. క్రీడా రంగంలో రాణిస్తున్నందుకు అవార్డుకు ఎన్నికయింది. పాఠశాలకు జాతీయ అవార్డు రావడంతో చైతన్య భారతి పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# టెక్నికల్‌గా బిఆర్ఎస్‌లోనే ఉన్నా

- సిఎం రేవంత్‌ను మాత్రం కలిశా
- నోటీసులపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల,ఆగస్ట్ 23(ఆర్ఎన్ఎ):**

టెక్నికల్‌గా తానింకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీస్‌లపై గద్వాల ఎమ్మెల్యే స్పందించారు.బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులతో మాట్లాడి వివరణ ఇస్తానని తెలిపారు. తాను అసలు పార్టీ మా-రలేదని, టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. మా కార్యాలయానికి స్పీకర్ నోటీ-స్ పంపారని తెలిపారు. నోటీ-స్‌పై న్యాయనిపుణులతో మాట్లాడి రి÷-లపై ఇస్తానన్నారు. అభివృద్ధి లక్ష్యంగానే తన చర్యలు ఉంటాయని చెప్పారు. తన నియోజక వర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు చెప్పుకొచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారించిన న్యాయస్థానం స్పీకర్ చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ యాక్షన్‌లోకి దిగారు. వచ్చే వారం నుంచి విచారణ ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చారు. వారి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి కూడా నోటీ-సులు ఇచ్చే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీ-సులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటీ-సులపై తాజాగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తమ కార్యాలయానికి నోటీసులు పంపారని.. వాటిని తమ పీఏలు తీసుకున్నారని తెలిపారు. తాను ఇంకా నోటీసులో ఏం ఉందో చదవలేదని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది అవాస్తవమని కీలక వ్యాఖ్యలు చేశారు.

తనని నమ్ముకున్న ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తన అడుగులు ఉంటాయని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని వివరించారు. చట్టాలను గౌరవించే వ్యక్తిని.. చట్టానికి లోబడి నిర్ణయం తీసుకుంటానని పేర్కొన్నారు. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న గౌరవిస్తానని ఎమ్మెల్యే అన్నారు. తనకి బీఆర్ఎస్ నేతలతో సహ సంబంధాలు బాగానే ఉన్నాయన్నారు. తనకు మాజీ సీఎం కేసీఆర్ అంటే అపా-రమైన గౌరవం ఉందని తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలి.






మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి.

**పద్మక్రాంతి, ఆగస్టు 23 (ఇబ్రహీంపట్నం ప్రతినిధి):**

ప్రశాంత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలని మహేశ్వరండిసిపి సునీత రెడ్డి తెలిపారు.ఇబ్రహీంపట్నం పరిధిలోని శాస్త్ర గార్డెన్ లో మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సునీత రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన వినాయక చవితి వేడుకలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా అవాంఛిత సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతవరణంలో నిమజ్జనం జరిగేలా చూసుకోవాలని అధికారులకు, మండపాల నిర్వాహకులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, అధికారులు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శాంతియుతంగా సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు.

నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి డిసిపి సూచించారు. సిఐలు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలని, సీసీ టీవీలను విస్తృతంగా వినియోగించాలని, విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. భక్తుల సందర్శన ను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూ లైన్లను ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా చోరవ తీసుకొవాలని, కరెంట్ షాక్ కొట్టకుండా మండపాల వద్ద ప్లాస్టిక్ పరదాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసీపీ కెవిపి రాజు, ఇబ్రహీంపట్నం సీఐ, మంచాల సీఐ, యాచారం సిఐ,ఫార్మాసిటీ సీఐ, ఆదిభట్ల సీఐ, మాడుగుల సిఐ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వినాయక చవితి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు.

## జిల్లా ఎస్పీడి. జానకి. ఐపిఎస్.

**పద్మక్రాంతి, ఆగస్టు 23, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా :**







మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫ=ఒన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీడి. జానకి, ఐపీఎస్ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన అన్ని కేసుల్లో సమగ్ర విచారణ చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఎస్పీ సూచించారు. ఎస్సీ,ఎస్టీ యాక్ట్, ఉమెన్ అగైనెస్ట్ కేసులు, పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

**గణేష్ ఉత్సవాల్లో పోలీసు ప్రత్యేక చర్యలు.**

వినాయక చవితి పండుగకు జిల్లా పోలీసు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారని జిల్లా ఎస్పీ జానకి తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. శాంతి కమిటీ సమావేశాల ద్వారా మతపరమైన సామరస్యాన్ని కాపాడాలని సూచించారు. పట్టణాలు, గ్రామాల్లో ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేయాలని సూచించారు. పండుగ సందర్భంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈసమీక్ష సమావేశంలో డీస్పీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్, రామకృష్ణ, వుమెన్ పీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, ఐటీ కోర్ టీం రవి, ఎస్సై లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి.

- పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరి చేరవు.
- ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి.
- సీజనల్ వ్యాధులపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి,
- నార్సింగి మండల కేంద్రంలో సుడిగాలి పర్యటన
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**పద్మక్రాంతి, ఆగస్టు 23, (మెదక్ జిల్లా ప్రతినిధి):**





ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రవ-ంత్తంగా ఉండాలని, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సాధించాలని, ప్రజారోగ్య పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.నార్సింగి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆస్పత్రి లో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను ఆయన పరిశీలించారు. మందుల నిల్వల రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిర్వహణపై వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. మందుల జాబితాను చూశారు. పక్కనే ఉన్న టీకాల గదిలోకి వెళ్ళి ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన పలు వ్యాక్సిన్లను పరిశీలించారు.అనంతరం ఆస్పత్రిలోని ల్యాబోరేటరీ, ఇంజెక్షన్ డ్రెస్సింగ్ రూమ్, ప్రసూతి గది, ఇన్ పేషెంట్ గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గత నెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. రోగులతో అయన మాట్లాడుతూ.. జిల్లాలో వారి నుంచి అతి భారీ వర్షాలు పడటం జరిగినదని మూడు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టినవని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని , డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు, విష జ్వరాలు సోకే అవకాశం ఉన్నందున అలాగే గ్రామ ప్రజలు ఇంటిని, ఇంటి ఆవరణ ను శుభ్రంగా ఉంచుకోవాలని, పంచాయతీ సెక్రటరీలు ఆశా కార్యకర్తలు గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించి నీరు నిలువకుండ తొలగిస్తున్నారని దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని దోమలు, ఈగలు వాలకుండా పరిశుభ్రంగా ఇంటిని ఉంచుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలనీ ప్రజలకు హితవు పలికారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానముకు పునరుద్ధరించాలి

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) రాష్ట్ర అధ్యక్షులు కె.హనుమంతురావు



**పద్మక్రాంతి ఆగస్టు 23 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు వివిధ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) రాష్ట్ర అధ్యక్షులు కె.హనుమంతురావు అన్నారు. ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిపిస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరుతూ రాజేంద్రనగర్ మండల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హనుమంతురావు మాట్లాడుతూ...2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలన్నీ నెరవేర్తాయని ఎన్నో కలలు కన్నాము, కానీ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ఉద్యోగ ఉపాధ్యాయ ఆశలు అడియాసలు చేస్తూ ఆగస్టు 23న 2014 రోజున ఒక చీకటి జీవో నెంబర్ 28 తీసుకొని రావడం జరిగిందన్నారు. ఈ జీవో ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న విధంగా 1.9 .2004 తర్వాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ సిపిఎస్ కొత్త పెన్షన్ను వర్తింపజేయాలని ఈ నిర్ణయం తీసుకోవడం అత్యంత దురదృష్టకర .2023 డిసెంబర్లో జరిగిన ఎన్నికల సమయంలో తమరు మేనిఫెస్టోలో ద్వారా అధికారంలోకి వచ్చిన 100 రోజులలో లోపు సిపిఎస్ రద్దు చేసి చేస్తామని తెలియజేశారు. కావున ఉద్యోగా ఉపాధ్యాయుల పక్షాన ఉన్న మీరు సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానమును పునరుద్ధరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. మా యొక్క డిమాండ్ ను రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ బొమ్మ రాములుకు వినతి పత్రాన్ని సమర్పించామన్నారు.ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీరావు, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి జి. బాలకృష్ణ, మండల మహిళా కన్వీనర్ యం. విజయమ్మ, మండల కార్యదర్శులు శ్రీకాంత్, మోహన్ లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.